


# నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్

విజయవాడ నుంచి హైదరాబాద్ కి ప్రయాణం చేసి ఇంటొకొచ్చిన వెంగళ్రావ్ తన భార్యతో చెప్పాడు

“కాస్తంత కాఫో, ఒళ్ళు నొప్పుల మాత్ర ఇవ్వు”

“ఏం?” అడిగింది శ్రీమతి వెంగళ్రావ్.

“బస్ లో వెనక సీట్లో కూర్చుని వచ్చాను. ఎగిరెగిరి పడ్డాను.. ఒళ్ళంతా నొప్పులు”

“అయ్యో!ం ముందు సీట్లో వాళ్ళని కాస్త సర్దుకోమని అడిగి, అక్కడ కూర్చోలేకపోయారా?”

“అడుగుదామంటే ముందు సీట్లో ఎవరూ లేరు…”

“అరరె.. అలాగా!” అంది శ్రీమతి వెంగళ్రావ్..!

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

కట్నం బాగా ఇస్తున్నారన్న ఆశతో గోపీ తల్లిదండ్రులు బాగా డబ్బున్న ఒక పల్లెటూరి పిల్లనిచ్చి పెళ్ళిచేశారు. పెళ్ళయిన తర్వాత తెలిసింది ఆ అమ్మాయికి ఒక కాలులేదని. అది తెలిసిన గోపీకి చాలా కోపం వచ్చింది.

"నాకు చెప్పా పెట్టకుండా ఒక కుంటమ్మాయి నిచ్చి పెళ్ళి చేస్తారా?" అన్నాడు గోపీ చాలా నిష్ఠూరంగా.

"అయితే ఏం రా! నువ్వేమైనా ఆమెతో పరుగు పందేని కెడుతున్నావా చెప్పు?" అన్నారు కట్నం డబ్బు లెక్క పెట్టుకుంటున్న తల్లీ తండ్రి.

✱✱✱

" ఏమయ్యా నీకెన్నిసార్లు సెలవు కావాలి? మొన్ననే కదా మీ నాయనమ్మ చనిపోయిందంటే సెలవిచ్చాను. మళ్ళీ ఇప్పుడే మొచ్చింది" అన్నాడు విసుగుతో కూడిన కోపంతో ఆఫీసరు.

"మా తాతయ్య పెళ్ళిసార్" అన్నాడు చిట్కాలావు వినయంగా.

✱✱✱

ఒక సైన్స్ పరీక్షలో కార్బన్ డయాక్సైడ్ ఎలా తయారు చేస్తారో రాయమన్నారు.

"ఈ ప్రపంచాన్ని భగవంతుడు సృష్టించాడు. కాబట్టి సృష్టిలోనున్న కార్బన్ డయాక్సైడుకూడా ఆ భగవంతుని చేతనే తయారు చేయబడింది" రాశాడు ఓ విద్యార్థి.

✱✱✱

ఒక మసకల్లావును కంటి డాక్టరు పరీక్షిస్తున్నాడు.

"చూడండి మీకెదురుగానున్న ఆ అక్షరాలు చదవండీ?"

"ఏ అక్షరాలు?"

"ఆ బోర్డులో రాసున్నవి"

"ఏ బోర్డులో?"

"అదిగో ఆ గోడకు వ్రేలాడతీసిన బోర్డయ్యా!"

"అసలు గోడెక్కడండీ"

✱✱✱

"చూడండీ? మీ రోగానికి మీరు పండ్లూ, కాయలూ ఎక్కువగా తినటం మంచిది. వాటికన్నా కూడా వాటి తోళ్ళు తినటం చాలా మంచిది. వాటిల్లో పండ్ల కన్నా ఎక్కువ విటమిన్లుంటాయని కనుగొన్నారు. సరేనా! ఇంతకీ మీకిష్టమైన పండ్లూ, కాయలూ ఏంటీ?" అన్నాడు డాక్టర్ వచ్చిన రోగి సీతాపతితో.

"పనసపండ్లూ, టెంకాయలూ"

రాంబాబు, శ్యాంబాబులు పెట్టిన కంపెనీలో సేల్స్‌గరల్‌గా కొత్తగా చేరింది జయ. ఆమె అంటే రాంబాబు, శ్యాంబాబులిద్దరికీ ఇష్టం. కానీ అందంగావున్న ఆమెను వ్యాపారంలో ఎవరైనా మోసం చేస్తారని భయపడ్డారిద్దరూ.

"ఒరేయ్ శ్యాంబాబూ! ఎందుకైనా మంచిది మనం జయకు మంచీ చెడ్డా నేర్పించాలిరా" అన్నాడు రాంబాబు.

"సరే, మంచేదో నువ్వు చెప్పు, నేను చెడ్డదో చెప్తాను" అన్నాడు శ్యాంబాబు.

"ఏమిటోనండీ, నాకు ఈ మధ్య ఎక్కువగా గాలిలో మేడలు కట్టడం బాగా అలవాటయిపోయింది" అన్నాడొక ఊహాగానం పరధ్యానంతో.

"మంచిదేలెండి. డబ్బు ఖర్చు, సిమెంటు అవసరం వుండదు" అన్నాడు పరధ్యానం వెంటనే అందుకుని.

ఇద్దరు వేటగాళ్ళు కలుసుకున్నారు.

"ఈ పక్క అడవిలో నేను వందలకొద్దీ పులులను చంపాను తెలుసా?"

"చెపితే ఎవరన్నా నమ్మాలయ్యా? అసలా అడవిలో పులులేలేందే"

"భలేవాడివే, మరవన్నీ చంపింది నేనేగదా! ఇంకెలా వుంటాయ్"

"ఏంటి అలావున్నావ్?" గద్దించింది భార్య దిగాలుగావున్న భర్తను.

"ఏం లేదే. బాంకునుంచి పదివేలు తీసుకొస్తుంటే దారిలో ఒక దొంగ ఎదురై కత్తి చూపించి ప్రాణమా, డబ్బా ఏది కావాలో కోరుకో అన్నాడే?" అన్నాడు భర్త వణుకుతూ.

"అంటే మరి డబ్బే ఇచ్చేసారా?" అంది గుడ్లురుముతూ భార్య.

ఆస్తిపాస్తుల్లేని గోవిందరాజుల్ని అత్తమామలు, ఆడబిడ్డలు లేరని చేసుకుంది బాగా డబ్బున్న కాంతం. పెళ్ళయిన తర్వాత కాంతం తండ్రి ఇంటికి కావాల్సిన సామానంతా కొనిచ్చి కాపురం పెట్టించాడు.

కానీ కాంతం ప్రతి క్షణం "ఆ బీరువా నాది, ఆ రేడియో నాది, ఆ చెంబు నాది, ఈ సామానునాది, చివరకు గోవిందరాజులు వాడే రేజరు కూడా నాది" అంటూండేది.

అలాంటిది ఒక రోజు అర్ధరాత్రి ఇంట్లో దొంగలు పడిన చప్పుడు వినిపించింది.

"ఏమండీ, లేవండీ, ఇంట్లో దొంగలు పడినట్లున్నారు?" అంది భయంగా కాంతం భర్తను లేపుతూ.

"దొంగలా! పడనీవే. ఈ ఇంట్లో నావంటూ ఏమీలేవు కదా" అన్నాడు గోవిందరాజులు నిద్రకుపక్రమిస్తూ.

COMMENTS